హామీలపై నిరుద్యోగులు ఉద్యమించాలి

- బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్‌వాల్మీకి

వనపర్తి, జూన్ 15: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా అమలు చేయడం లేదని, అందుకు నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని ప్రశ్నించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ వేసిందన్నారు. అలాగే 18ఏండ్లు పైబడి చదువుకొ నే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తామన్న హామీ ఊసేలేదన్నారు. యూత్ క మిషన్ ఏర్పాటు చేసి రూ.10లక్షలు వరకు వడ్డీలేని రుణం ఇంకా అమలు చేయలేదన్నారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఎక్కడని ప్రశ్నించారు. రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద రూ. వేయికోట్లతో నిధిని ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధిహామీ ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. నిరుద్యోగ భృతి సంగతి హామీని గంగలో కలిపేశారన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగల సమస్యలపైన అబద్ధపు మాటలు చెప్పిఓట్లు వేయించుకున్నారో, అదేవిధంగా అవి నెరవేర్చేందుకు నిరుద్యోగులు పెద్దఎత్తున హామీలు నేరవేర్చేవరకు సమరం చేయాల్సిన సమయం అసన్నమైందన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గిరి, కోఆర్డినేటర్ హేమంత్, నాయకులు సుబ్బు, రాజు సాగర్, అలీం, నాగరాజు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య అభ్యుదయకవి శ్రీశ్రీ

శ్రీశ్రీకి నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు

వనపర్తి టౌన్, జూన్ 15: తెలుగు సాహిత్య అభ్యుదయకవి , తెలుగు కవిత్వాన్ని రక్షించిన అభ్యుదయ కవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ)అని ప్రజావాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో కవితా వైతాళికుడు, విప్లవ కవిత చోదకుడు శ్రీశ్రీ వర్ధంతిని ఉద్యోగ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశ్రీ కలం, గళంతో జనచైతన్యానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, వ్యాఖ్యాత నర్సింహశర్మ, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు నాగరాజు, ఆంజనేయులు, దేవన్ననాయుడు, బాలెమియా, కృపానందగౌడ్, విద్యార్థులు ఉన్నారు.

అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు వైద్యపరీక్షలు

పాన్‌గల్, జూన్ 15: మండలంలోని కేతేపల్లి, నిజామాబాద్ గ్రామాల్లో అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు శనివారం డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. 40ఏండ్లు పైబడివారు క్రమం తప్పకుండా బీపీ, షుగర్ ఇతర వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్లు రాంచందర్, శ్రీలక్ష్మి, ఆశ కార్యకర్తలు కవిత, చిన్నమ్మ, సంధ్య, ప్రమీల పాల్గొన్నారు.

గోహింసకు పాల్పడే వారిపై చర్యలు

ఖిల్లాఘణపురం, జూన్ 15: హిందువుల ఆరాధ్య దేవతగా పూజింపబడుతున్న గోవులను తరలించినా, వధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఎస్సైని కోరారు. శనివారం ఆ సంఘం సభ్యులు ఎస్సైకి వినితిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏటా బక్రీద్ సందర్భంగా గోవులను అక్రమంగా తరలించి గోహింసకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సై స్పందిస్తూ గోవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం తమ దృష్టికి వచ్చిందని, అందుకు స్పెషల్ టీంను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎవరికైనా అనుమానం వస్తే మాకు సమాచారం అందించి సహకరించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వినతి అందజేసిన వారిలో వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, బీజేపీ జిల్లా కన్వీనర్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

పాగుంటస్వామికి బంగారం వితరణ

బంగారం వితరణ చేస్తున్న భక్తులు

కేటీదొడ్డి, జూన్ 15: పాగుంట వేంకటేశ్వరస్వామికి ఇటిక్యాల ఎస్సై వెంకటేశ్ తులం బంగారం వితరణ చేశారు. శనివారం ఆలయానికి వెళ్లి ఆలయ కమిటీ, అర్చకుల సమక్షంలో అందజేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎస్సై ప్రత్యేక పూజలు చేయగా.. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నులి పురుగులను నలిపేద్దాం

అలంపూర్, జూన్ 15: ఏడాది నుంచి 19ఏండ్ల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చి నులి పురుగులను పూర్తిగా నిర్మూలిద్దామని మండల వైద్యాధికారిణి ప్రసూణారాణి అన్నారు. ఈనెల 20వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులకు శనివారం అవగాహన కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE
★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★SIFEL MINERALS PVT. LTD. Vacancies at Thirumalaiahpally (V), Bhoothpur, Telangana. 1.Industrial Electrician for Minor Factory Repairs, 2. Accountant for GST Billing, Sales Record maintenance and reporting. Ph: 9118126666.
NT-333883

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

దివ్యాంగులకు అన్నివేళ లా సహకారం

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- 26 మంది దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ

వీల్ చైర్లను దివ్యాంగులకు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జూన్ 15: దివ్యాంగులను అన్నివిధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగ సహకారం ఉంటుందని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లా స్థానిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 26 మంది దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ హాజరై అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వారిని అన్నివిధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల కోసం జిల్లాలోని 7 దివ్యాంగుల పునరావాస కేంద్రాలు సేవలందిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కేంద్రాలను బలోపేతం చేయడానికి అన్నిరకాలుగా సహకారం అందిస్తామన్నారు. కేంద్రాల్లో అన్ని అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా నేడు బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్లు పంపిణీ చేయడం హర్షించదగినదన్నారు. ఫౌండేషన్ వారు కూడా ఎల్లప్పుడు దివ్యాంగుల సేవలో ముందుంటారని, వారిసేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నాగేంద్ర, అడిషనల్ డీఆర్డీవో భీమయ్య, బ్రింగ్‌ఏ స్మైల్ ప్రతినిధులు రాజశేఖర్, వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్ అధికారులు, దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వాచ్‌మెన్ మృతి

కాచిగూడ, జూన్ 15 : పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని వాచ్‌మెన్ మృతిచెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పూర్ణచందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలం ఆగారం చెందిన బాలమైసయ్య కుమారుడు బింగి రాజు(22)శనివారం మలక్‌పేట-డబీర్‌పుర రైల్వేస్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడం తో అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాల బిల్లులు ఇవ్వడం లేదని ఫిర్యాదు

గద్వాల అర్బన్,జూన్ 16: విజయ డెయిరీ నిర్వాహకులు రైతుల దగ్గర నుంచి పాలు సేకరించుకొని బిల్లులు ఇవ్వడంలేదని రైతులు కలెక్టర్ సంతోష్‌కు శనివారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ.. విజయ డెయిరీ నిర్వాహకులు రైతుల నుంచి పాలు సేకరించుకొని సమయానికి పాల బిల్లులు వేయకుండా కాలయాపన చేస్తున్నార ని, దాదాపు రూ.12లక్షలు పెండింగ్ పెట్టారని గుర్తు చేశారు. పాల బిల్లులు సమయానికి రాక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. పశుపోషణతోనే తమ జీవితం ఆధారపడి ఉన్నదని, అధికారులు తక్షణమే స్పందించి పాల బిల్లులు తక్షణమే చెల్లించే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి: కేసు నమోదు

చిన్నంబావి, జూన్ 15: తాగిన మైకంలో వ్యక్తిపై దాడిచేసిన ఘటన మండలంలోని పెద్దదగడలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం.. పెద్దదగడకు చెందిన వెంకటస్వామి తన పొలానికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన ఎర్రగొల్ల గౌనికాడి సుధాకర్ అడ్డగించి అకారణంగా దాడిచేసి గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమో దుచేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

పెరమల వెంకటస్వామి దళితుడనే కారణంతో గౌనికాడి సుధాకర్ దాడిచేశాడని మాలల చైతన్య స మితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాల కేశవులు అ న్నారు. శనివారం దాడిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కక్షపూరితంగానే వ్యవహరించి దళితుడిపై దాడి చేశారని దాడి చేసిన వారిపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మూడు ఆవులు, రెండు ఎడ్లు పట్టివేత

ఉండవెల్లి, జూన్ 15: మూడు ఆవులు, రెండు ఎడ్లను పోలీసులు పట్టుకున్న ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. ఏపీలోని కల్లూరుకు చెందిన కుర్వ ఆంజనేయులు మూడు ఆవులు, ఒక కోడెదూడను, కర్నూలు జిల్లా అశోక్‌నగర్‌కు చెందిన సాయి ఒక ఎద్దును తీసుకొని పెబ్బేర్ సంతలో విక్రయించేందుకు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలో పట్టుబడ్డారు. మూడు ఆవులు, రెండు ఎ ద్దులు ఉన్నట్లు గుర్తించి ఇద్దరిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

అమరచింతను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

అమరచింత, జూన్ 15: గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని.. ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులకు కొరత లేదని.. అధికారులు ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తమకు నివేదికలు అందజేస్తే అమరచింత మండలాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాలతి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేతోపాటు వనపర్తి జెడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు. అధికారులు సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకుముందు తాసీల్దార్ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజ, తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా, ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్

మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

- జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, జూన్ 15: విద్యార్థులు చదువుతోనే ఉన్నత స్థానానికి ఎదుగుతారని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక అన్నారు. శనివారం మండలంలోని కనిమెట్టలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యార్థులకు పాఠశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించిందని, మన ఊరు-మన బడి పథకం ద్వారా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో ప్రశాంత్, జగన్మోహన్‌రెడ్డి, పరమేశ్ పాల్గొన్నారు.

పట్టుదలతో చదవి ఉన్నత స్థానానికి ఎదగాలి

మల్దకల్, జూన్ 15: ప్రతిఒక్క విద్యార్థి పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంఈవో సురేశ్ ఆకాంక్షించారు. 2024 సంవత్సరంలో పదో తరగతిలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు దాత శేషంపల్లి నర్సింహులు శనివారం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్‌ల ఎంఈవో ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పదోతరగతిలో మండలటాపర్‌గానిలిచిన విజయ్‌కృష్ణకు రూ.10వేలు, రెండోబహుమతి కింద భానుప్రియ, భారతికి ఒక్కొక్కరికీ రూ.8వేలు, మూడో బహుమతిగా మౌనికకు రూ.5వేలు, నాలుగో బహుమతిగా బేడిద వాణిశ్రీకి రూ.5వేలు, విద్యార్థులకు కన్సొలేషన్ బహుమతి కింద రూ.2,500 చొప్పున అందజేశారు. అనంతరం దాతను ఎంఈవోతోపాటు జీహెచ్ఎంలు నరేశ్, నర్సింహయ్యశెట్టి, రిటైర్డు ఎంఈవో స్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకి, లక్ష్మీనారాయణ, క్రాంతి, భాస్కర్, విజయలక్ష్మి, జాకీర్ పాల్గొన్నారు.

పనిబాట వదిలి బడిబాట పట్టాలి

కేటీదొడ్డి, జూన్ 15: చదువుకునే వయస్సుగల ప్రతి ఒక్కరూ పనిబాట వదిలి బడిబాట పట్టాలని ఎంపీపీ మనోరమ అన్నారు. రైతువేదికలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణానాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాధికారి అ క్బర్, ఎంపీడీవో రాములునాయక్, ఎంఈవో సురేశ్, ఎస్సై తదితరులు పాల్గొన్నారు

ఆదిశిలాక్షేత్రంలో భక్తుల రద్దీ

మల్దకల్, జూన్ 15: ఆదిశిలాక్షేతంలో స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం అర్చకులు పంచామృతాభిషేకం, బిందెసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే సద్దలోనిపల్లిలో కృష్ణస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో అక్షరభ్యాసం.

మల్దకల్, జూన్ 15 ; మండలంలోని నేతువానిపల్లి, తాండ గ్రామాలలో గల అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం చిన్నారులకు అక్షరభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతధిగా సూపర్‌వేజర్ నాగరాణి హాజరైయ్యారు. కార్యక్రమంలో టీచర్లు బాలమణి, ఉమా, జయలక్ష్మి పాల్గొన్నారు.

సేవలు చిరస్మరణీయం

వనపర్తి టౌన్, జూన్ 15: ఉద్యోగ, ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని జీహెచ్ఎం ఉమాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా సేవలందించి పదవీ విరమణ పొందిన విశాలాక్షి దంపతులను జీహెచ్ఎం, ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో సత్కరించారు.

విద్యార్థులకు రూ.1,17,160 నగదు అందజేత

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న శిరీషా

వనపర్తి, జూన్ 15: మండలంలోని రాజపేట ప్రభుత్వ పాఠశాలలో 6 నుంచి 10 వతరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన శనివారం విద్యార్థులకు పలుస రవీందర్‌గౌడ్ జ్ఞాపకార్థం కుమార్తె శిరీష నగదు పురస్కారాలను అందజేసినట్లు హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను మరింత ప్రోత్సహించే విధంగా రాజపేటకు చెందిన శిరీష, శ్రీధర్‌గౌడ్ దంపతులు వారి తండ్రి జ్ఞాపకార్థం రూ.1,17,160 నగదు పురస్కారాలను అందజేశారని తెలిపారు. నగదును ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్ తో కలిసి దాతలు పదిలో 9.7గ్రేడ్‌సాధించిన ఆర్.ప్రణవీకి రూ.20,116లు, 9.0 సాధించిన ఎన్.సిరికి రూ.15,116లు, 9వతరగతిలో భవానీకి రూ.15,116 లు, ఏ.పవన్‌కుమార్‌కు రూ.12,116లు, 8వ తరగతిలో కె.దివ్యకు రూ. 12,116, శ్రీదేవికి రూ.10, 116లు, 7వ తరగతిలో అఖిలకు రూ.10,116, నందినికి రూ.8,116లు, 6వ తరగతిలో కె.ప్రణవీ రూ.8,116, ఆర్.భవానీకి రూ.6,116 అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవో మహానంది, డీసీఈబీ కార్యదర్శి చంద్రశేఖర్, పరీక్షా అధికారి గణేశ్, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవానిరతితో వాసవీక్లబ్ సేవలు

విద్యాసామగ్రిని అందజేస్తున్న వాసవీక్లబ్ ప్రతినిధులు

ఆత్మకూరు, జూన్ 15: సేవానిరతితో వాసవీక్లబ్, వనితాక్వీన్స్ సేవలందిస్తున్నాయని ఆ సంస్థ ఇంటర్నేషనల్ గవర్నర్ రేణికుంట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం డాన్ టూ డస్క్ (సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం) లో భాగంగా ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రెండు రోజుల్లోనే రూ. 20కోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వాటర్‌ట్యాంక్ వితరణ, వీధి వ్యాపారులకు గొడుగులు, అంగన్‌వాడీ చిన్నారులకు తదితర వాటికి అందించారు. కార్యక్రమంలో గెస్ట్‌ఆఫ్‌హానర్‌గా కల్యశ్రీనివాసులు, రీజియన్ చైర్మన్ కండెకృష్ణ, రీజియన్ గవర్నర్ రమేశ్‌శెట్టి, సెక్రెటరీగా గోటూరు వెంకటేశ్, స్థానిక అధ్యక్షులు నరేశ్, సృజన, సెక్రెటరీ రాఘవేంద్ర, దీప్తి, కోశాధికారి శివ, రాముని నీలేశ్‌శెట్టి, జోన్ చైర్మన్ సూరంపల్లి నవీన్ పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగ నియమాకలపై విచారణ చేపట్టాలి

అమరచింత, జూన్ 15: అమరచింత మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులు చేపట్టిన వారసత్వ ఉద్యోగ నియమాకల్లో తీవ్ర అక్రమాలు జరిగాయని, అర్హులైన వారిని పక్కనపెట్టి అర్హత లేని వారిని నియమించారని, ఆ నియమాకలపై సమగ్ర విచారణ చేసి అర్హులైన తమకు నాయ్యం చేయాలని పట్టణానికి చెందిన కొంగరి కృష్ణమూర్తి శనివారం మానవహక్కుల సంఘం, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పురపాలక సంఘం మంత్రి, పురపాలక సంఘం కార్యదర్శికి ఫిర్యాదు చేసిన ట్లు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. అమరచింత పంచాయతీ కార్యాలయంగా ఏర్పాటు అయిన ప్పటి నుంచి, మున్సిపాలిటీగా ఏర్పాటు వరకు బిల్ కలెక్టర్ విధులను నిర్వహించిన తనతండ్రి కొంగరి అంబదాస్ స్థానంలో వారసత్వంగా ఉద్యోగ నియమాకం కోసం దరఖాస్తు చేసుకోగా, పాలకవర్గ సభ్యులు కొంతకాలం పనిచేసి పదవీ విరమణ పొందిన వారి వారసులను నియమించారని, ఎక్కువ కాలం పని చేసిన తమకు అన్యాయం చేశారని ఆరోపించారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

పెద్దమందడి, జూన్ 15: కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతిచెందిన ఘటన మండలంలోని జంగమాయిపల్లిలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వంగూరు రాములు, గొనికారి మల్లేశ్‌కు చెందిన గొర్రెపిల్లలపై కుక్కలు దాడి చేయడంతో 30 గొర్రెపిల్లలు మృతిచెందినట్లు తెలిపారు. రోజువారీగా గొర్రె పిల్లలను వలలో పెట్టి గొర్రెలను మేపేందుకు వెళ్లగా గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసినట్లు తెలిపారు. దీంతో దాదాపు రూ.2లక్షల నష్టం వాటిల్లినట్లు సురేందర్‌గౌడ్ తెలిపారు.

ఉద్యోగ విరమణ సర్వసాధారణం

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

ప్రిన్సిపాల్ కమలను సన్మానిస్తున్న బండ్ల జ్యోతి

గద్వాల అర్బన్, జూన్ 15: ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సర్వసాధారణమైనదని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కమల పదవీ విరమణ వేడుకలకు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఒప్పించి కృషి చేశారన్నారు. దానిని రూపకల్పన చేసి ఎంతోమంది విద్యార్థులకు నర్సింగ్ రంగంలో తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర ప్రిన్సిపాల్ కమల పోషించారని గుర్తు చేశారు. విద్యార్థులను భవిష్యత్‌లో మంచి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ కమలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేజీబీవీ ఏర్పాటుకు పాఠశాలల పరిశీలన

పాఠశాలను పరిశీలిస్తున్న డీఈవో ఇంద్రాణి

రాజోళి, జూన్ 15: మండల కేంద్రంలో కేజీబీవీ ఏర్పాటుకు పలు పాఠశాలలను డీఈవో ఇంద్రాణి శనివారం పరిశీలించారు. గతంలో మండలంలో ఏర్పాటు చేసిన కేజీబీవీ హాస్టల్‌ను బిల్డింగ్ కొరతతో వడ్డేపల్లిలో ఉన్న పాఠశాలకు తరలించారు. స్థానిక నేతల ఫిర్యాదుతో పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికెళ్లడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎంఈవో నర్సింహులుతో కలసి రాజోళిలోని ఉర్దూ పాఠశాల, ఎస్సీ హాస్టల్ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నేతలు రాజోళిలో నూతన భవనం నిర్మించి అందులో కేజీబీవీ ఏర్పాటు చేస్తే బాగుటుందని డీఈవోకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో శాంతిరాజు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భగీరథ రెడ్డి, వెంకటేశ్, శ్రీనివాసులు, ఎస్‌వో చంద్రకళ, పద్మ, సరోజ, శాంతయ్య, నాగేశ్, నాయకులు గంగిరెడ్డి, దస్తగిరి, ముగ్గెన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

కొత్తకోట, జూన్ 15: పట్టణం